31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 8 మార్చి 2026 పేజీలు : 8

## ఇఫ్తార్ విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి

- పోలీసు కమిషనర్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు హాజరైన మున్సిపల్ కమిషనర్, ఎంఐఎం నేత గులాం అహ్మద్



**కరీంనగర్, మార్చి 07 :** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది... గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. శనివారం జిల్లా పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌తో పాటు -2లో

### అన్ని వసతులతో నూతన కోర్టు

## భవన సముదాయం



- కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు
- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్
- సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ సముదాయానికి నిర్మాణానికి భూమి పూజ
- శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07:** కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్‌తోపాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపనలో -2లో



### విద్యార్థులు లక్ష్యాలను చేరేందుకు

## నిరంతరం శ్రమించాలి

**-జగిత్యాల కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7:** విద్యార్థులు లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ -8లో

# బియ్యం దొంగలకు అధికారుల అండ



**రోజులు గడుస్తున్నా రికవరీ ఎక్కడ?**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్):** హుజురాబాద్ డివిజన్లో సీఎంఆర్ ధాన్యం రికవరీ ప్రహసనంలా మారింది. ప్రభుత్వ నుండి "కస్టమ్డ్ మిల్లింగ్ రైస్" కింద ధాన్యాన్ని పొంది మిల్లర్లు అమ్ముకున్నారు. ధాన్యాన్ని పట్టించి ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా పెద్ద మొత్తంలో మిల్లర్లు నొక్కేశారు. కోట్లాది రూపాయల ధాన్యం మింగేశారు. అయితే ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాల్లో పదుల సంఖ్యలో రైస్ మిల్లులు ఉన్నాయి. చాలామంది మిల్లర్లు ప్రభుత్వ నుండి సీఎంఆర్ పేరిట ధాన్యాన్ని పొందారు. కోట్లాది రూపాయల విలువచేసే ధాన్యం రైస్ మిల్లులో ఉండాల్సి ఉండగా అది మాయమైంది. రోజులు, నెలలు గడుస్తున్నప్పటికీ అధికారులు తూతూ మంత్రంగానే రికవరీ చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో రైస్ మిల్లర్లు, వ్యాపారులు అమ్ముకున్నారు. వచ్చిన డబ్బుతో ప్రైవేటు ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఒక రైస్ మిల్లర్ ఏకంగా తన రైస్ మిల్లులో ఫంక్షన్ హాల్ కూడా ఏర్పాటు చేశాడు. ఓ రైస్ మిల్లర్ హైదరాబాదులో ఖరీదైన భవనం నిర్మించాడు.




ఓ వ్యాపారి ఎక్కడున్నాడో కూడా తెలియదు. కొంతమంది రైస్ మిల్లర్లు తమ మిల్లులను లీజుకు ఇవ్వగా లీజు దారులు ధాన్యం పొంది అమ్ముకున్నారు. ఈ ధాన్యాన్ని రికవరీ చేయాలని ప్రభుత్వం నుండి కఠినమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం అమలు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సివిల్ సప్లై అధికారులు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు ఈ వ్యవహారంలో చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వానికి ధాన్యం బాకీ ఉన్న వ్యాపారులపై పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేసి చీటింగ్ కేసులు నమోదు చేయాల్సి ఉండగా ఆ పని మాత్రం ముందుకు సాగడం లేదు. అధికార యంత్రాంగం రాజకీయ అండతోనే పెద్ద ఎత్తున మిల్లర్లు ధాన్యం పొందారని విమర్శలు ఉన్నాయి. హుజురాబాద్ డివిజన్లో ఏ రైస్ మిల్లర్ ఎంత సీఎంఆర్ పొందారు? ఎంత ప్రభుత్వానికి ఇచ్చారు? ఎంత ఇవ్వాల్సి ఉంది? అన్న సమాచారాన్ని కూడా అధికారులు చెప్పడం లేదు. మిల్లర్లకు అధికారులకు అవగాహన ఉన్నందువల్లే ఈ వ్యవహారం ముందుకు సాగడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సిఎంఆర్ ధాన్యాన్ని గడిచిన అయిదారేళ్లుగా మిల్లర్లు కొందరు పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలకు పడగలెత్తారు. రాజకీయ అండతో, ప్రభుత్వ అధికారులను మేనేజ్ చేస్తూ కాలం గడుపుతున్నారు. రైస్ మిల్లర్ల తీరుపై, అలాగే అధికారుల ఉదాసీన - 2లో

## బియ్యం దొంగలకు అధికారుల అండ

**మొదటి పేజీ తరువాయి....** వైఖరిపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే హుజురాబాద్ డివిజన్లో రేషన్ బియ్యం కూడా బ్లాక్ మార్కెట్కు తరలి వెళ్తోంది. రేషన్ బియ్యాన్ని గ్రామాల నుండి ఏజెంట్లను పెట్టుకొని కొనుగోలు చేసి పాలిష్ చేసి తిరిగి ఎఫ్సిఐకే లేవీ పెట్టి, ఇతర రాష్ట్రాలకు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. అధికారులు సీఎంఆర్ ధాన్యాన్ని రికవరీ చేయడంతో పాటు అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టాల్సి ఉంది.

## అన్ని వసతులతో నూతన కోర్టు ...



**మొదటి పేజీ తరువాయి....**పాల్గొనగా, సిరిసిల్లలో హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు చేసి.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నూతన కోర్టు భవన సముదాయం అన్ని కోర్టుల నిర్వహణకు సరిపోయే విధంగా ఉంటుందని వెల్లడించారు. నూతన కోర్టులో మౌలిక వసతులతోపాటు తగినంత సిబ్బంది ఉండాలని సూచించారు సిరిసిల్ల జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధితో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి పొందింది అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. పెండింగ్ కేస్ ల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు.ఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ పేర్కొన్నారు. రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అందేలా న్యాయవ్యవస్థ పని చేయాలన్నారు. ప్రతి పౌరుడు న్యాయస్థానాన్ని ఆశతో, నమ్మకంతో ఆశ్రయించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కోర్టు భవనం నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. సిరిసిల్లలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం దేశంలో ప్రసిద్ధి చెందిన పవిత్రక్షేత్రాలలో ఒకటి. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారనీ. ఈ ఆలయం ఈ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందనీ తెలిపారు.

సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతల్లో నేత కార్మికుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇక్కడి నేత కార్మికులు తయారు చేసే చీరలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లు, ఇతర వస్త్రాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వేలాది కుటుంబాలు ఈ టెక్స్టైల్ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు.

అందుకే సిరిసిల్లను చరిత్ర, ఆధ్యాత్మికత, పరిశ్రమలు కలిసిన సంపద నగరంగా పేర్కొంటారని గుర్తు చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంస్కృతి, కార్మికుల కృషికి ప్రతీకగా నిలిచిన సిరిసిల్ల ఒక ముఖ్యమైన జిల్లాగా ప్రఖ్యాతిగాంచిందని పేర్కొన్నారు.జిల్లా సంక్షేమశాఖ ఆద్వర్యంలో దివ్యాంగ డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ఎంపవర్ కార్ట్ లు హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

అనంతరం హై కోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధ్యులు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా సన్మానించారు.

# వైద్య విద్య అభివృద్ధి కోసం సకల సదుపాయాలు కల్పిస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ జగతీ దేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు డి. ఎం. ఎఫ్. టి. నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని వైద్య విద్య అనేది ప్రత్యేకమైనదని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ అందించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం బెల్లంపల్లి రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు నిలుపడం ద్వారా రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని పటిష్టపరిచి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని విద్యార్థులు ఏకాగ్రతతో చిత్తశుద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని విద్యార్థుల కొరకు త్వరలోనే స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల కొరకు నూతన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు ఒక వేయి మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య విద్య కొరకు అవసరమైన తరగతి గదులు ల్యాబ్ మెటీరియల్ ఫ్యాకల్టీ ఇతర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని విద్యార్థులకు అవసరమైన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వరుసగా జరిగిన పంచాయితీ మున్సిపల్ ఎన్నికల కారణంగా ఆలస్యం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య విద్య ఎంతో ఖర్చుతో కూడుకుందని అర్హత గల విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యను పూర్తి చేసి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ ఓ డి శ్రీకాంత్ ఎ. డి. తులసీదేవి డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎం. రమేష్ పోలీస్ అధికారులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ, మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏ రంగంలోనైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో హక్కులు ఉన్నాయని తెలిపారు.మహిళా అధికారులు తమ పూర్తి శక్తి, సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పురుషుల కంటే మహిళల్లో నిబద్ధత ఎక్కువగా ఉంటుందని, పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్, పాఠశాలలు మరియు కళాశాలల్లో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు, ముఖ్యమైన బందోబస్త్ బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్న ఏసీపీ, మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ఎస్సై సంధ్యారాణి, రామగిరి ఎస్సై దివ్య, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై అనూష, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు స్నేహా...

**మొదటి పేజీ తరువాయి...** మత పెద్దలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జూర వండ్లు, డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజాను విరమింపజేశారు. ఈసందర్భంగా ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. సనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఏడాదిలో 11 నెలలు తమ కోసం, ఒక నెల రమాజన్ మాసం మొత్తం అల్లాహ్ కోసం కేటాయించి, చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు. అనంతరం ఇస్తార్ విందు ఇచ్చిన పోలీసు కమిషనర్ గౌస్ అలంను పూలమాలలు, శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ఆత్మీయ సన్మానం చేశారు.వివిధ పార్టీల నాయకులు మత పెద్ద అలీముద్దీన్ నిజామీ, గఫార్, ముస్లిం కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలి

### -రైతు ఐక్యవేదిక అధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (07):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మెక్కజోన్న కొనుగోలు చెయ్యలని కోరుతు జగిత్యాల జిల్లా ఐక్య వేదిక అధ్వర్యంలో ఇబ్రహింపట్నం తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నిరసన తెలిపి ,రైతులతో కలిసి మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరుతు తహశీల్దార్ వరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. బహిరంగ మార్కెట్ లో వ్యాపారులు క్వింటాల్ కి 16 వందలనుండి 17 వరకు కొనుగోలు చేయడం లేదని, మార్క్ ఫెడ్ ద్వారా ఆలస్యం చేయకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల చేతిలో రైతులు మోసపోకుండా కాపాడాలని, గత ఖరీఫ్ లో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మక్కల రుపాయలు 300 పైగా మంది రైతులకు 6వేల క్వింటల్ల పెండింగ్ బకాయిలు విడుదల చేపించాలని కోరుతు వినతిపత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి,నాయకులు బాయి లింగరెడ్డి, జిలాల పవన్,గుజ్జుల రమేష్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండ సర్పంచ్ వెంకట్‌కు కేంద్ర స్థాయి గుర్తింపు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (07):** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని వర్షకొండ గ్రామ సర్పంచ్ పోనుకంటీ వెంకట్ కీ భారత ప్రభుత్వం చేపట్టిన సామాజిక రక్షణ యాక్టివిటీలో కేంద్ర స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఫిబ్రవరి నెలలో జరిగిన ఈ పోటీల్లో, గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు, నీటి, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల, సామాజిక భద్రత వంటి కార్యక్రమాలకు గాను ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సర్పంచ్ కు రూ.35వేల నగదు బహుమతి లభించింది. కాగ వెంకట్ ను పలువురు అభినందించారు.

## 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం



**చురకలు విలేకరి ఎండపల్లి, మార్చి 7:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గౌరవ జిల్లా కలెక్టర్ చేపట్టిన జయీభవ విజయీభవ 2.0 కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి 43 మంది విద్యార్థులలో 36 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ తెలిపారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు పిల్లలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మారం సునీత రెడ్డి హాజరై, పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు చాలా ముఖ్యమని, ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కాంగ్రెస్ నాయకుల ఆర్థికసహాయం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7:** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ కు చెందినతల్లిదండ్రులను కోల్పోయిన పేదింటి ఆడబిడ్డ వివాహహానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి రూ. 30 వేల ఆర్థిక సాయంతో పాటు క్వింటాల్ బియ్యం,చీర అందజేసి కష్టాల్లో ఉన్న పేదలకు తోడుగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన పేదింటి ఆడబిడ్డ పుట్ట పాక రజిత వివాహానికి తమవంతు సాయం అందించి పెద్దమనసు చాటుకున్నారు.వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన పుట్టపాక రజిత పెళ్లి నిశ్చయం కాగా ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి క్వింటాల్ బియ్యం అందజేయగా, ఇతర నాయకులు, దాతలు కలిసి రూ. 30,000 రూపాయల నగదు,ఒక చీరను శనివారం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.తల్లిదండ్రులు లేని రజిత వివాహనికి అండగా నిలిచి ఈ చిరు సహాయం చేసి నట్లు భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు అండగా ఉంటామని దాతలు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుల ఔదార్యాన్ని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ,దాతలను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు,మండల బిసి సెల్ అధ్యకుడు బందెల ఉదయ్ గౌడ్,స్థానిక నాయకులు పెద్దూరి భరత్ కుమార్,వెలగందుల సంతోష్,గుమ్ముల అజయ్, కొండ లక్ష్మీనారాయణ, లకుమల్ల సాయి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### విజయీభవ పంచ సోపానాల

## కరపత్రాల పంపిణీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి7 :** జగిత్యాల జిల్లా మండలకేంద్రం వెల్గటూర్ ఉన్నతపాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పంచ సోపానాలు పేరుతో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ద్వారా జారీ అయినజయీభవవిజయీభవ 2.0 మార్గదర్శక సూత్రాల కరపత్రాలను పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడా నికి ఈ సూచనలు దోహదం చేస్తాయని మండల విద్యాధికా రి బోనగిరి ప్రభాకర్, ప్రధానోపా ధ్యాయులునందయ్యవిద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ పరీక్షలు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి,07::--** నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి మండల కేంద్రానికి చెందిన కైరి శంకర్ గౌడ్ సతీమణి ఇటీవల స్వర్గస్తులు కావడంతో శనివారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి మృతి పట్ల గాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కన్నాపూర్‌లో శ్రమదానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కన్నాపూర్ గ్రామంలో శనివారం పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రా మసర్పంచ్ పోట్టవత్తిని సతీష్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రం చేసి చెత్తను తొలగించారు.

### వెల్గటూర్ ఎంపీడీఓగా

## ధర్మపురి ఎంపీఓకు అదనపు బాధ్యతలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఎంపీడీవోగా ధర్మపురి ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న నరేష్ కు శనివారం జిల్లాకలెక్టర్ సత్య ప్రసాద్ అదనపు బాధ్యతలను కట్టబెట్టారు. వెల్గటూర్ లో విధులు నిర్వహించే ఎంపీడీఓ పాడి వెంకట ప్రసాద్ 45 రోజుల ట్రైనింగ్ నిమిత్తం హైదరాబాద్ కి వెళ్లడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఎంపీఓ నరేష్ గతంలో ఎండపల్లి ఎంపీడీవో గా కూడ విధులు నిర్వహించారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి 50 కిలోల బియ్యం అందజేత



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఆడబిడ్డ పుట్టపాక రజిత వివాహానికి స్థానిక భక్తాంజనేయ ఆలయ చైర్మన్, సీని యర్ కాంగ్రెస్ నాయకులు మేరుగు నరేష్ తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేసి సేవాబావాన్ని చాటుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాను సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.నిరుపేద యువతి వివాహానికి మరికొంత మంది దాతలు ఎవరికి తోచిన విదంగా వారు నగదు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు.ఈ కార్యక్ర మంలో బండమీది గోపి,వార్డు సభ్యులు, స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7:** మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్మికులు చైర్పర్సన్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ఫీజుల పేరుతో ఇబ్బందులు పెట్టడం సరికాదు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7:** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులు పెట్టడం సరికాదని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మార్చి 14 నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వమని నిరాకరించడం సరికాదన్నారు. విద్యార్థులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ అధికార వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావచ్చన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, కౌన్సిలర్ అరవ లక్ష్మి, నాయకులు చిట్ల గంగాధర్, నరేందుల శ్రీనివాస్, గాదాసు భూమన్న, బాసెట్టి దుబ్బరాజం, చిలుక రాజన్న, వేముల దేవరాజం తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7 :** జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా మెట్ పల్లి పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి, మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం . స్పందన. మున్సిపల్ మేనేజర్ ఎస్. వెంకటలక్ష్మి, ఎంపీ ఎస్ఓ గంగారెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ మాదారపు ప్రగతి, ముద్ధం రచన, బిల్ కలెక్టర్స్ పటేరి ధర్మేందర్, కుంట నిఖిల్, పాలెపు స్వప్న, మార్గం రాకేష్, మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది, ఆర్పీలు గుజ్జేటి సరోజ, సుద్దాల అమల, జంగం స్వప్న మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7 :** గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యా నికి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం చిన్నారుల నిమిత్తం బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు అందజేస్తున్న పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వార్డు ఏఎన్ఎం, నర్స్, ఆర్పి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శనివారం కొడిమ్యాల మండల కేంద్రం, దమ్మాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రం, దమ్మాయి పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులు, గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడీ కేంద్ర భవనం తదితర అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్దిదారులకు త్వరితగతిన ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుతూ సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపిడివో, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థలాన్ని కేటాయించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7:** జగిత్యాల జిల్లా చల్గల్ గ్రామంలో వాలంతరీ వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మినీ స్టేడియంలకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. జగిత్యాల ప్రాంత రైతుల సౌలభ్యం కోసం చల్గల్లో వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాన్ని 120 ఎకరాల్లో ఏర్పాటు చేశారని, అందులో మామిడి మార్కెట్కు 25 ఎకరాల, వ్యవసాయ మార్కెట్కు 5 ఎకరాల, గోదాముల నిర్మాణం, రైల్వే లైన్ ఏర్పాటుకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి వినియోగిస్తున్నారని, గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్కు చల్గగల్ వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రంలో సుమారు 25 ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన కేంద్రీయ విద్యాలయంకు ఇక్కడే 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, క్రీడాకారులను ఉత్తమ క్రీడాకారులకు తీర్చిదిద్దడానికి మినీ స్టేడియం ఏర్పాటుకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, కేంద్రీయ విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మినీ స్టేడియంలకు స్థలాన్ని కేటాయిస్తే ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ మారుతుందని, విషయంలో తగిన నిర్ణయం తీసుకొని భూ కేటాయింపులకు ఉత్తర్వులు జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

### శ్రీ చైతన్యలో

## ముందస్తు మహిళా దినోత్సవం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 7.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు.మహిళా ఉపాధ్యాయుల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతియేటా మార్చి8న ప్రపంచవ్యాప్తంగా మహిళలు జరుపుకునే పండుగ ని,లింగ సమానత్వం మహిళల హక్కులు, సామాజిక ,ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించడం, మహిళలపై హింసను నిరసిస్తూ మహిళా దినోత్సవంజరుపుకుంటున్నట్లు తెలిపారు.1975లో ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించి వేడుకలను ప్రారంభిం చిందని తెలిపారు.ఈ సందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ మహిళా లేనిదే ఏది సాధ్యం కాదని తెలిపారు, గృహిణి స్థానం నుంచి రాష్ట్రపతి స్థానం వరకు అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు సమత, వనజ, ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితీ, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, అనిత, కీర్తి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 7:** జగిత్యాల పట్టణంలోని మానస స్కూల్ విద్యార్థిని శ్రేయాన్వి అఖిల భారత సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 23వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం విద్యార్థిని శ్రేయాన్వి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజిత రావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరి చరణ్ రావు, మౌనిక రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎంపిడివోగా రామకృష్ణ




**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, మార్చి 7 :** ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి అధికారిగా రామకృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇబ్రహీంపట్నం ఎంపిడివోగా పని చేస్తున్న సిహెచ్.గణేష్ 45 రోజుల శిక్షణకు వెళ్లగా ఆయన స్థానంలో కోరుట్ల ఎంపిడివోగా పని చేస్తున్న రామకృష్ణకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివో రామకృష్ణకు అధికారులు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సివిల్స్ విజేత సృజన తండ్రి గుడెల్లి రాజేశంకు ఘన సన్మానం

**-తెలంగాణలో మొదటి స్థానం, సింగరేణి బిడ్డగా కీర్తి గడించిన సృజనకు ప్రత్యేక ప్రశంసలు.**
**-అమ్మాయని చూడకుండా ఐదేళ్లు ఖర్చులకు వెనుకాడక ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు.**
**ప్రతి సింగరేణియుడు గుడెల్లి రాజేశంను ఆదర్శంగా తీసుకోవాలి**
**-ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7.** యూపీఎస్సీ లో ర్యాంకు సాధించిన సృజన తల్లిదండ్రులను తోటి మిత్రులు యూనియన్ నాయకులు కార్మికులు సన్మానం చేశారు. శుక్రవారం వెలువడిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో జాతీయస్థాయిలో 55వ ర్యాంకుతో తెలంగాణలో మొదటి స్థానం సాధించి, సింగరేణిబిడ్డగా కీర్తి గడించిన గుడెల్లి సృజనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి తండ్రి సింగరేణి ఆర్జీ3 ఓసి1లో ఉద్యోగ పని చేస్తూ కూతురు ప్రతిభను గుర్తించి కోచింగ్ ఖర్చులకు వెనుకాడకుండా, అమ్మాయని చూడక, ఐదు సంవత్సరాల నుండి ఢిల్లీలో ప్రత్యేక శిక్షణ ఇప్పించి, తన భార్య రాణి సలహా, సహకారంతో కుమారులు రవితేజ, విష్ణుతేజలతో సమానంగా ప్రోత్సహించినందులకు గుడెల్లి రాజేశంను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. సింగరేణి ఆర్జీ3 పరిధిలోని సెంటనరికాలనీలోనే పదవ తరగతి వరకు, ఇంటర్ హైదరాబాదులో, సింగరేణి ప్రాంతంలోని జేఎన్టీయూ (మంథని)లో ఇంజనీరింగ్ చేసి ప్రపంచంలో అతి కష్టమైన పరీక్ష అయిన సివిల్స్ సాధించిన సృజన కు హ్యాట్సాప్ చెప్పుతూ, ప్రతీ సింగరేణి ఉద్యోగి కష్టపడి పనిచేస్తూ వచ్చే జీతంతో కుటుంబసభ్యుల సంక్షేమం, పిల్లల ఉన్నత స్థాయికి పాటుపడాలని, ఈ విషయంలో గుడెల్లి రాజేశంకుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, పట్టుదలతో కష్టపడి ఫలితం వచ్చేవరకు ప్రయత్నించిన సృజనను ప్రత్యేకంగా అభినందిస్తూ కొనియాడారు. ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, సంక్షేమ అధికారి సాయి స్వరూప్, యూనియన్ నాయకులు మల్లేష్ యాదవ్, మల్లారెడ్డి, అల్లం తిరుపతి, కట్కూరి శ్రీనివాసరెడ్డి, బంక చంద్రశేఖర్, యం.ప్రభాకర్ రెడ్డి, ఎండి.ఇస్మాయిల్, జి.నరేష్ కుమార్, సతీష్, దాసరి శ్రీనివాస్, దాడి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్లు అందజేయాలని టియుడబ్ల్యూ జే (ఐజెయూ)రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో,డెస్క్ జర్నలిస్టు, ఉర్దూ మీడియా విభాగాల్లో వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్కడిటేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 252 లో లోపాలు ఉన్న కారణంగానే యూనియన్ తరపున ముందుగానే ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఇప్పటికే కొన్ని సవరణలు చేసినట్లు తెలిపారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ల కేటాయింపులో కోత పెడుతున్నారని అపోహలు ఉండొద్దన్నారు. విషయాన్ని ఇప్పటికే ఐ అండ్ పి ఆర్ కమిషనర్ తో పాటు సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల డిస్కు జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు టీయూడబ్ల్యుజే తరపున 100% మద్దతు ప్రకటించామన్నారు.

**జర్నలిస్టుల పక్షపాతి టియుడబ్ల్యూజే..**

టియుడబ్ల్యూ జే గత ఆరున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుల పక్షపాతిగా వ్యవహరిస్తుందని, ఏ ప్రభుత్వానికి ఏ పార్టీకి కొమ్ముకాయదని విరాహత్ అలీ స్పష్టం చేశారు. మండల విలేకరులకు అక్రెడేటేషన్ కార్డు అందేలా కృషి చేసిన యూనియన్ టీయూబ్ల్యూజె అని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో యూనియన్ బలోపేతానికి కృషి చేసిన ప్రతి సభ్యుడికి ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ విషయంలో రాష్ట్ర కార్యదర్శిగా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రెడిటేషన్ విషయంలోనే కాదు, ఆరోగ్యం విషయంలోనూ తమ యూనియన్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ నుంచి డెస్క్ జర్నలిస్టుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ కు వినతి పత్రాలు అందజేశారు. జీవోలో సవరణలు చేయాలని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, యూనియన్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాటం నాగరాజుగౌడ్, ఎన్ సతీష్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, జిల్లా కోశాధికారి జిల్లెల రఘు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 07 :** మా ఊరు బాగుం డాలి,,,, మా పిల్లలు బాగుండాలి,,,,, మా పాడి పంట సమృద్ధిగా చల్లంగా చూడూ పోచమ్మ తల్లో అంటూ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.రెడ్డి సంక్షేమ సంఘానికి చెందిన మహిళలు భక్తి శ్రద్ధల తో ఇంటికో బోనం ఎత్తారు, గొల్లపల్లి బస్టాండు నుండి ప్రధాన వీధుల గుండా పోచమ్మ ఆలయం వరకు మహిళలు బోనము ఎత్తుకొని డప్పు చప్పుల్ల మధ్య పోతరాజుల విన్యాసా లతో శివసత్తుల పూనకాల తో ఊరేగిం పుగా చేరుకున్నారు, ఈసారి పోతరా జుల ప్రత్యేక వేషాలు విన్యాసాలు గొల్లపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని గోగూరి శ్రీనివాస్ రెడ్డి ఎత్తు కున్న పెద్ద బోనం పై తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాన్ని ఆర్ట్ వేయించి ప్రత్యేక రంగుల తో చూడ ముచ్చటగా అలంకరించిన బోనం పలువురుని విశేషంగా ఆకట్టు కున్నాయి. అట్టి బోనాలను బోనాలలో అమ్మవారికి వండుకుని తెచ్చిన కూరగా యల నైవేద్యాలను తీపి వంటలను మహిళలు ప్రత్యేక పూజలు చేసి పోచమ్మ తల్లి కి సమర్పించుకున్నారు. పోతరాజులు పట్నాలు వేసి పోచమ్మను పలు విధాల కొలిచారు. వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి చెరువు కుంటలు నిండి పాడిపంట సమృద్ధిగా పండాలి ఊరు బాగుగా ఉండాలి. పిల్లలను బాగుగా చూడాలని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. రెడ్డి సంక్షేమ సంఘ ప్రతినిధుల ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని గ్రామదేవతలకు కొందరు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ప్రత్యేక పూజలు చేశారు. రెడ్డి సంక్షేమ సంఘం పిలుపుమేరకు స్థానిక రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులతో పాటు స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ , వార్డు సభ్యులు ఏ ఏం సి చైర్మన్. షేక్ సాబేర బేగం గౌస్ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నరసయ్య పాల్గొన్నారు

## కల్వచర్లలో ఉచిత ఎక్స్-రే ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) మార్చి 7 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఊపిరితిత్తుల వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఎక్స్-రే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి తెలిపారు.శనివారం కల్వచర్ల పల్లె దవాఖానలో ఈ ఉచిత ఎక్స్-రే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారానికి మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతీ నొప్పి, దమ్ము వంటి లక్షణాలు ఉన్న వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అలాగే సిగరెట్, మద్యం సేవించే వారు మరియు షుగర్ ఉన్న వారు కూడా తప్పనిసరిగా ఎక్స్-రే పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి గ్రామ ప్రజలను కోరారు.

## బోనంపై సీఎం రేవంత్ రెడ్డి ఫొటో ఆర్ట్ వేయించిన అభిమానం

**-బోనాన్ని సందర్శించి అభినందించిన ఏఎంసి చైర్మన్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేవంత్ రెడ్డి వీరాభిమాని గోగూరి శ్రీనివాస్ రెడ్డి బోనాల పండుగ సందర్భంగా తన ఇంటి బోనానికి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాన్ని స్థానిక ఆర్టిస్టు అనిల్ కుమార్ తో ఆర్ట్ వేయించి తన వీరాభిమానాన్ని చాటుకున్నారు, గొల్లపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పోచమ్మ బోనాల పండుగా పెద్ద ఎత్తున నిర్వహించగా తన ఇంటి నుండి ఏకంగా పవిత్రమైన బోనంపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రాన్ని ఆర్ట్ వేయించి గోగూరి శ్రీనివాస్ రెడ్డి ఎత్తుకొని పోచమ్మ తల్లికి సమర్పించారు గోగూరి శ్రీనివాస్ రెడ్డి గతంలో బతుకమ్మపై, మొన్న సంక్రాంతి సందర్భంగా వాకిట్లో సప్తవర్ణాలతో సీఎం రేవంత్ రెడ్డి బొమ్మను వేయించి ఆయన వార్తల్లో కి ఎక్కారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు పలువురు శ్రీనివాస్ రెడ్డి వీరాబిమానం పట్ల కృతజ్ఞతలు తెలిపారు .బోనాన్ని ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సందర్శించారు,

## ఆదర్శ పాఠశాల ఘన్ముక్లలో ఘనంగా వీడ్కోలు వేడుకలు




**చురకలు విలేఖరి వీణవంక మార్చి 07:** మండలంలోని ఘన్ముక్ల తెలంగాణ ఆదర్శ పాఠశాల లో శనివారం ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడుకోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శోభారాణి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని కార్యక్రమాలలో ముందుండాలని సూచించారు.విద్యార్థులు పాఠశాలలో పొందిన జ్ఞానంతో వివిధ రంగాలలో రాణించాలని,10వ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాధికారి శోభారాణి ని శాలువాతో పాఠశాల ప్రిన్సిపల్ మోయిజ్ బేగ్,ఉపాధ్యాయబృందం సత్కరించారు.విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం విద్యార్థుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో మహిళా దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7.** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకలను పాఠశాలవరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు అనంతరం గెలిపించిన వారికి ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను కమాన్పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మరియు ఎస్సై కొట్టే ప్రసాద్ గారు ఈ కార్యక్రమానికి హాజరై వారికి బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కొనియాడారు పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి రంగంలో కూడా మహిళా మణులు ముందు వరుసలో ఉండి దేశానికి వారు వెన్నుముక కావాలని అదేవిధంగా ఇప్పటినుండే బాలబాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించాలని మహిళా మణులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి భూలక్ష్మి గౌతమి ప్రియాంక చామంతి రజిత సుమ నాగరాణి తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కుట్టు మిషన్ కేంద్రాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7.** మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే మహిళలు ఆర్థికంగా ఎదగాలి అని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన తహసిల్దార్ ముస్త్యాల వాసంతి తో కలిసి పరిశీలించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో మహిళల కొరకు ప్రత్యేక కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను అలీఫ్ సంస్థ తో కలిసి ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల్ల శ్రీధర్ బాబు తమ సొంత ఖర్చులతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని దృక్పథంతో నియోజకవర్గంలోని చాలా చోట్ల కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే శిక్షకులకు అలీఫ్ సంవత్సవారు జీతం ఇవ్వడం జరుగుతుందని అలాగే మహిళలకు భోజనం తో పాటు సాయంత్రం టి మరియు బిస్కెట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. వారి వెంట ఆర్ఐ స్రవంతి, గ్రామ కార్యదర్శి ఝాన్సీ, ఉప సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్, శిక్షకురాలు గోస్కుల సరోజన, పెంచికలపేట ఉప సర్పంచ్ చోపరి శేఖర్, వార్డు సభ్యుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07 :** ఎల్లారెడ్డి పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ వెంకటేష్ ను సర్పంచ్ ల ఫోరం ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మర్యాద పూర్వకంగా శనివారం కలుసుకున్నారు. సిఐని కలిసిన వారిలో ఏఎంసీ వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి లు కలిసి విషెస్ తెలిపారు,

## రొంపి కుంటలో వైద్య విద్యార్థుల సర్వే

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7.** కమాన్ పూర్ మండలం పంబిగుంట గ్రామంలో రామగుండం సిమ్స్ కళాశాల వైద్య విద్యార్థులు శనివారం సర్వే నిర్వహించారు.రెండో విడత రొంపికుంట గ్రామాన్ని సందర్శించిన వైద్య కళాశాల విద్యార్థులు.శనివారం నాడు రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2025(మొదటి సంవత్సరం) బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం ( ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) కమాన్ పూర్ మండలం లోని రొంపికుంట గ్రామం యందు రెండవ సారి చేపట్టడం జరిగింది. గ్రామ కుటుంబాలను సందర్శించడం జరిగినది. వైద్యవిద్యార్తలు తాము దత్తత తీసుకున్న కుటుంబాలను సందర్శించి వారియొక్క ఆరోగ్య సమాచారం మరియు కుటుంబ ఆర్థిక స్తితిగతులు ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించిన సమాచారాన్ని సేకరించడం జరిగినది. వేసవిలో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది.

## ప్రమాదవశాత్తు గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 07:** వీణవంక మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అను గీత కార్మికుడు వృత్తి రీత్యా శుక్రవారం సాయంత్రం సమయంలో తాడి చెట్టు ఎక్కడానికి వెళ్లి ప్రమాదవాశాత్తు తాటి చెట్టు పై నుండి జారి కింద పడడం తో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే 108వాహనంలో మెరుగైన చికిత్స నిమిత్తం జమ్మికుంట

## ప్రభుత్వ ప్రణాళికలను సర్పంచ్‌లు విజయవంతం చేయాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని గ్రామాలలో సర్పంచ్ లు ప్రభుత్వ ప్రణాళికలను విజయవంతం చేయాలని శనివారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 6 వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో చేపట్టవలసిన ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు ప్రభుత్వం ఒక వైపు మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకొని గ్రామాలు శుభ్రంగా అయ్యే విధంగా ఈ ప్రణాళికను అమలు చేయడం జరిగిందన్నారు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వరకు 99 రోజుల ప్రణాళికను చేపట్టడం జరిగిందన్నారు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కిందిస్థాయి నుండి ప్రజలలో అవగాహన కల్పించి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత సర్పంచ్. లు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన ఉందన్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15 ఆర్థిక సంఘం కింద నిధులను ఖర్చు పెడుతూ ఈ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు

## మార్చి 15 నుంచి యోగా తరగతులు ప్రారంభం

### -మార్చి 15 నుండి ఉచిత యోగా తరగతులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07 :** ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ప్లే గ్రౌండ్లో ఉదయం 6గంటల నుండి 7గంటల వరకు ఉంటాయని, అందరూ ఆహ్వానితులే అని యోగా గురువు ఎలిగేటి కృష్ణ సిరిసిల్ల హాజరవుతారని, ఇప్పుడు జీవన విధానంలో మార్పు రాకుంటే మెదడు, గుండె జబ్బులు, లివర్, బ్లడ్ క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ కాబట్టి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా యోగా చేయడమే వీటికి సరైన మార్గము. బి.పి, షుగర్, ఒత్తిడితో బాధపడుతున్నవారు, సీనియర్ సిటిజన్స్ ఎవరైనా కూడా సద్వినియోగం చేసుకోవచ్చనీ వివరాలకు దుంపెన రమేశ్ 9441672057, సాన రవి 8096742710 లను సంప్రదించాలని కోరారు.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా




**చురకలు విలేఖరి వీణవంక మార్చి 07:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కార్యాలయం మొత్తాన్ని శుభ్రం చేశారు.అంగన్‌వాడీ పిల్లలకి కొత్త డ్రెస్ లు సర్పంచ్ మండల కుమార్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలు అంగన్వాడి సెంటర్లోని పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహారం అందించడం జరుగుతుంది. అనారోగ్య సమస్యలు రాకుండా అంగన్వాడి సెంటర్ ను పరిశుభ్రంగా చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ రవీందర్, వార్డుమెంబర్లు, కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ వైరస్ వాక్సిన్

### -హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రఘు

### -మెడికల్ ఆఫీసర్ సరియా అంజుమ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 07 :** ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 14 సంత్సరాల వయస్సు ఉన్న (2011 లో జన్మించిన ) అమ్మాయిలకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్ పి వి ( హ్యూమన్ పంపిల్లోమా వైరస్ )వాక్సిన్ తేది 08-03-2026 నుండి మన ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సర్కార్ దావఖన ) లో ఇవ్వబడునని హాస్పిటల్స్ సూపరిటెండెంట్ డాక్టర్ రఘు మెడికల్ ఆఫీసర్ సరియా అంజుమ్ తెలిపారు, హెచ్ పి విఅనేది ఒక సాధారణ వైరస్. ఇది అనేక రకాల కాన్సర్ లకు దారి తీస్తుందన్నారు. ఈ హెచ్ పి వి వాక్సిన్ ద్వారా భవిష్యత్ లో రాగాల అనేక రకాల కాన్సర్ లు రాకుండా నివారించ గల్గుతుందని. ఇట్టి అవకాశన్ని వినియోగించుకొని రాగాల కాన్సర్ వ్యాధులనుండి రక్షణ పొందగలరని ఆయన కోరారు.

## ట్రెసా ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7 :** జగిత్యాల జిల్లా ట్రెసా ఆధ్వర్యంలో శనివారం మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, మహిళ ఉద్యోగులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెసా అధ్యక్షుడు ఎండి. వకీల్, కలెక్టరేట్ ఏవో షాదాబ్ హకీమ్, తహసీల్దార్లు వెంకటకిషన్, ఉదయ్, రామ్మోహన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మార్చి 7:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 90 రోజుల ప్రజాపాలన కార్యచరణ భాగంలో శనివారం మండలంలోని వెల్లుల్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత,శానిటేషన్, ఆరోగ్య సేవలు, గ్రామ అభివృద్ధి ముఖ్య అంశలుగా దీనిలో గ్రామస్తులత భాగ్యస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు తిరుపతి,పంచాయతీ కార్యదర్శి నారాయణ,ఉప సర్పంచ్ అనిరెడ్డి రాజశేఖర్, జీపీఓలు నాగరాణి,రాజేశ్వర్ వార్డు మెంబర్లు మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## రామాలయ కమిటీ చైర్మన్ గా మెడిచేల్మెల రవి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మార్చి 7:** మెట్ పల్లి మండల ఆత్మకూర్ గ్రామాల్లో గల శ్రీ సీతారామాంజనేయ ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా మెడిచేల్మెల రవి ఎన్నికయ్యారు. శనివారం జరిగిన గ్రామ,ఆలయ కమిటీ సమావేశంలో నూతన అధ్యక్షులుగా రవి ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యత కు ఆలయ అభివృద్ధి కై తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఇందులో సర్పంచ్ చిట్యాల రాజారాం, మాజీ ఆలయ చెర్మన్ జీవన్ రెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పురె రమేష్, దుద్దుల తిరుపతి,లక్కం మహిపాల్,అనిరెడ్డి భూమేష్, కాటిపల్లి సురేష్ రెడ్డి,పాలేపు సత్యనారాయణ,పాన్,డా భూమేష్,మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్.బి.ఎస్.కె కోరుట్ల బృందం ఆరోగ్య అవగాహన

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మార్చ్ 7 :-** రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం కోరుట్ల బృందం కోరుట్లలోని బి. టి జి ఎం ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ బాయ్స్ ఫస్ట్ కోరుట్ల ను సందర్శించి విద్యార్థుల కోసం ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా టెలిమానాస్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒత్తిడి నిర్వహణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆర్ బి ఎస్ కె కోరుట్ల వైద్యాధికారి డాక్టర్ రాధారాణి, ఫార్మసిస్ట్ డి. భార్గవి ఏ ఎన్ ఎం. ఎం. నిరోష విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ జె. రాములు, స్టాఫ్ నర్సు ఎండి ఖాజా నసీరుద్దీన్, ఇన్‌ఛార్జి శంకర్‌తో పాటు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్లో పన్ను వసూళ్లను రద్దు చేయాలి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మార్చి 7 :-** కోరుట్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ స్టేట్ వండర్లపై టెండర్ ద్వారా వసూలు చేస్తున్న పన్నును రద్దు చేయాలని నేషనల్ ఆకర్ ఫెడరేషన్ ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మీర్ ఇనాయత్ అలీ భఖరీ డిమాండ్ చేశారు. ఈ పన్ను రాజ్యాంగానికి విరుద్ధంగా వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. చిన్న వ్యాపారస్తులు తమ జీవనోపాధి కోసం వ్యాపారం చేస్తుండగా ఈ పన్ను వారికి భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో ఈ అంశంపై కోర్టులో పిటీషన్ దాఖలు చేయగా ఆ కేసులో తీర్పు కూడా వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఈ టెండర్ విధానం రద్దు చేసినప్పటికీ కోరుట్ల పట్టణంలో మాత్రం ఇప్పటికీ కొనసాగుతుండటం బాధాకరమని అన్నారు. కావున కోరుట్ల పట్టణ ప్రజలు చిన్న వ్యాపారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ టెండర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 7 :** ధర్మపురి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మారంపల్లి రాజేష్ మాట్లాడుతూ మహిళలు ఇటు కుటుంబ బాధ్యతలు మరియు వృత్తి బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. నేడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదంటే దీనికి మహిళా శక్తి కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత లు మహిళ ఉపాధ్యాయులు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రావులపల్లి శ్రీనివాస్ మరియు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 7:** ప్రతి ఒక్కరూ మహిళా లను గౌరవించుకోవలని సర్పంచ్ కుమ్మరి తిరుపతి అన్నారు. శనివారం మండలం లోని కమలాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలను ఘనం గా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమ్మరి తిరుపతి మాట్లాడుతూ మహిళలను గౌరవిస్తూ వారు స్వతంత్ర నిర్ణయాలుతీసుకునే వాతావరణం కల్పిస్తూ మహిళ సాధికారత ద్వారానే అభ్యుదయ సమాజం నిర్మితం అవుతుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారంటే దానికి కారణంమైన అనేక పోరాటాల వెనుక నిలబడిన ఎందరో మహిళామణుల శ్రమ ఫలితమని వారిని స్మరించు కొనుటకు మార్చి 8 న మహిళ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కటకం లక్ష్మణ్ వార్డ్ సభ్యులు నేరేళ్ల రమేష్ గౌడ్, ఒడ్డేటి కరుణాకర్ మిల్కురి సుజాత,మరియు ఉపాధ్యాయ బృందం మ్యాన పవన్ కుమార్,నూనావత్ రాజేష్, గజెల్లి సునీత,సంద వెంకటేష్, గ్రామ పెద్దలు ఒడ్డేటి శంకరయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ప్రజాపాలన ప్రభుత్వం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మార్చి 7:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో శనివారం ఉపాధిహామీ కార్మికులను కలిసి వారికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ పై అవగాహనా కల్పించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదల అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తుందని, గ్రామ గ్రామాన అన్ని విధాలుగా అభివృద్ధి పనులు నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్ల సాయగౌడ్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు,ఉపసర్పంచ్ లక్మ చిన్నయ్య, కార్యదర్శి ప్రశాంత్ కుమార్,ఉపాధి హామీ కార్మికులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే



**చురకలు విలేకరి, జగిత్యాల మార్చి 7:** వృద్ధ తల్లి దండ్రుల పోషణ విస్మరించి, వేధింపులకు గురిచేస్తే వారి వారసులకు జైలు శిక్ష విధిస్తామని జగిత్యాల డివిజన్ వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో పి. మధు సూదన్ హెచ్చరించారు. శనివారం వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్డీవో మధుసూదన్ వెల్గటూర్ మండలం జగదేవ్ పేటకు చెందిన బద్దం అనంత రెడ్డి, అదే మండలం ముక్కట్రావ్ పేటకు చెందిన అయిండ్ల లచ్చయ్య, పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన రాగి లింగయ్య, కొడిమ్యాల మండలం ఆరెపెల్లి గ్రామానికి చెందిన గాదె మల్లేశం, జగిత్యాల మండలం తిప్పన్న పేట గ్రామానికి చెందిన సుద్దాల రాయబోసు ల కొడుకులు, కూతుర్లు,కోడళ్ళను విచారించారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లి దండ్రుల పక్షాన వాదన లు వినిపిస్తూ న్యాయం చేయాలని కోరారు. విచారణ కు హాజరు కానివారిపై సైతం చట్టరీత్యా చర్యలకు ఆర్డీవో నోటీసులు జారీచేశారు. విచారణల్లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అసిస్టెంట్ గౌరి శెట్టి విశ్వనాథం,ఎఫ్. ఆర్. వో. కొండయ్య, సెక్షన్ సీనియర్ సహాయకులు పద్మజ లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్‌పై ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన సదస్సు




**చురకలు ప్రతినిధి కోరుట్ల, మార్చి 7 :-** స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో గౌతమ్ హై స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి మూలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లో వేయాలని చెప్పారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చేతులు తరచుగా కడుక్కోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో "స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ భారత్" లక్ష్యాలను సాధించేందుకు పరిశుభ్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గౌతమ్ హై స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న చెత్తను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత రాణి, ఆర్ఎంఓ డా. వినోద్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డా. రమేష్, శానిటేషన్ సూపర్వైజర్ మద్రి సంతోష్, ఐసీఎన్ సురేందర్, జ్యోతిర్మయి, గౌతమ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ గోపి, కిజార్, క్రిస్టినా, విజయ్ నాయక్, పాఠశాల విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు కోరుట్లలో 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మార్చి 7 :-** కోరుట్ల మండలంలోని అర్బన్ రూరల్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల కోసం తెలంగాణ విద్యాశాఖ ఈ సంవత్సరం మార్చిఏప్రిల్ నెలల్లో నిర్వహించే పదవ తరగతి (ఎస్ ఎస్ సి) పరీక్షలకు మొత్తం 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఈ పరీక్షలు 14-03-2026 నుండి 13-04-2026 వరకు జరుగనున్నాయి. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి మొత్తం 1684 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం ప్రతి కేంద్రానికి ఒక్కొక్కరు చొప్పున 8 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 8 మంది డిపార్ట్మెంటల్ అధికారులు నియమించబడినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రశ్నపత్రాల రవాణా మరియు భద్రత కోసం 2 మంది వెహికల్ ఇన్‌చార్జీలు, 2 మంది కస్టోడియన్లు కూడా నియమించబడ్డారు. ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచే ఏర్పాట్లు చేశారు. అలాగే అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫర్నిచర్, ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లు, తాగునీరు, మూత్రశాలలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థులు లక్ష్యాలను చేరేందుకు...

**మొదటి పేజీ తరువాయి...**
ఆకస్మికంగా సం దర్శించారు. ఈ సందర్భంగా మధ్యా హ్నం భోజనంలో విద్యార్థులకు అంది స్తున్న కామన్ మెనూ ప్రకారం వండు తున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు తదితర అంశాలను సమీక్షించారు. స్టోర్ రూమ్లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు మరియు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికలపై అక్కడి స్పెషల్ ఆఫీసర్లు మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠ్యాంశాల్లోని పలు ప్రశ్నలు అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని ప్రోత్సహించారు. చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో 1 ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు జిల్లాకు మరియు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం, వసతి సదుపాయాలపై నేరుగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, డిపివో మదన్ మోహన్, ఎంపిడివో స్వరూప రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### సృజనకు శుభాకాంక్షలు
## తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 7:** యూపీఎస్సీలో ర్యాంకు సాధించిన సృజనకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. పన్నూరు సర్పంచ్ చిన్నం మహేష్ పటేల్ ద్వారా ఫోన్లో సృజన తల్లిదండ్రులను అభినందిస్తూ మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. సృజనను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆమె కృషి, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. సృజన తల్లిదండ్రులతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి , వారి కుటుంబ సభ్యులను అభినందించారు. తమ కుమార్తె మీరు కృషి చేసి తీసుకొచ్చిన జేఎన్టీయూ మంథని ఇంజినీరింగ్ కళాశాలలో చదివి ఈ స్థాయికి చేరుకోవడం తమ కుటుంబానికి ఎంతో గర్వకారణమని సృజన తల్లిదండ్రులు తెలిపారు. అలాగే, గత సంవత్సరం గ్రూప్1 ద్వారా ఎంపికై ఉద్యోగం సాధించి ముఖ్యమంత్రి మరియు ఐటీ మంత్రి చేతుల మీదుగా ఆర్డర్స్ కూడా తీసుకొని, ప్రస్తుతం గ్రూప్1 ద్వారా ఎంపికై డి.ఎస్.పి ట్రైనింగ్ అకాడమీలో ఉన్న విషయాన్ని కూడా సృజన తల్లిదండ్రులు మంత్రి శ్రీధర్ బాబు కి వివరించారు. ఈ సందర్భంగా పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ కూడా సృజన తల్లిదండ్రులతో కలిసి ఉన్నారు. మంత్రి సృజనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## జగిత్యాల పట్టణ అభివృద్దే నా ప్రధాన ఏజెండా

**-రాజకీయాలు ఎన్నికల వరకే..**
**-ఎంపి అర్వింద్ వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా.**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 7 :** జగిత్యాల పట్టణ అభివృద్దే తన ప్రధాన ఏజెండా అని,రాజకీయాలు ఎన్నికల వరకేనని, ఎంపి అర్వింద్ వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే ఎంపి అర్వింద్ సీఎం రేవంత్ రెడ్డికి చదువు లేదని, ఆయనకు ఏమి తెలియదని చేసిన వ్యాఖ్యలు సరికావని, ఎంపి అర్వింద్, ప్రధాని మోడీ ఎంత వరకు చదివారో సమాధానం చెప్పాలన్నారు. ఎంపి అర్వింద్ ఆయన అనుచరులకు పదవి కోసమే తనపై తప్పుడు సమాచారంతో వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, ఎంపి అర్వింద్ చేసిన వ్యాఖ్యలను ఆయ న విజ్ఞతకే వదిలేస్తున్నానని, కేంద్రీయ విద్యాలయం స్థల విషయంలో తాను చేసిన ప్రతి పనికి తన వద్ద పూర్తి ఆధారా లు ఉన్నాయన్నారు. జాతీయ రహదారి లో అనంతారం బ్రిడ్జి, రాయికల్ మండ లం సింగరావుపేట బ్రిడ్జి విషయంలో నిధులు ఎందుకు మంజూరు కాలేదో ఎంపి అర్వింద్ సమాధానం చెప్పాలన్నారు. ఆర్టికల్ 275 కింద గిరిజనులకు రావాల్సిన నిధుల కోసం కేంద్ర మంత్రిని కలిసి విన్నవించిన నిధులు మంజూరు చేయలేదన్నారు. జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపి అర్వింద్ చిన్నచూపు చూస్తున్నారని, అందువల్లనే నవోదయ పాఠశాలను కోరుట్లకు కేటాయించారన్నారు. కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని, కేంద్రీయ విద్యాలయం విషయంలో ఎంపి అర్వింద్ పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్, మినీ స్టేడియంకు స్థలాలను కేటాయించాలని సీఎం రేవంత్రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్లకు వినతిపత్రాలను అందించానని తెలిపారు. తాను గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించనని, జగిత్యాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగినందయ్య, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం ఆడువల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, నాయకులు షేక్ చాంద్ పాష, గట్టు సతీష్,క్యాదసు నాగయ్య,బాలే శంకర్,తోట మల్లికార్జున్, అహమ్మద్,చందా పృథ్వీ, బద్దం జగన్ మోహన్ రెడ్డి, బోడ్ల రాజు, కొలగాని సత్యం, మ్యానపురి మహేష్, కుసరి అనిల్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

### మంత్రిచిత్తశుద్ధితో గౌరవెల్లి ప్రాజెక్టు
## నీరందించాలని డిమాండ్



**చురకలు విలేకరి చిగురుమామిడి ఫిబ్రవరి 7:** మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని, పక్షపాత వైఖరి మానుకొని చిత్తశుద్ధితో గౌరవెల్లి ప్రాజెక్టు నుండి రైతులకు సాగు నీరు అందించాలని, అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో సహకరిస్తామని హుస్నాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ అరకొర పనులు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు తోటపల్లి రిజర్వాయర్ ద్వారా 23 వేల ఎకరాలకు సాగునీరు అందించామని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి సైతం గోదావరి జలాలను చూసి సొంత గ్రామం రేకొండలో సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతుల్లో పనులు లేవని ఎద్దేవా చేశారు. పార్టీ గుర్తులకు అతీతంగా ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్లకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందని, కేవలం కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి నిధులు మంజూరు చేయడం ఏంటని ప్రశ్నించారు.